# నిస్సీ జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

మార్చి - 2017 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


## నా ప్రభువా యెహోవా, నా నిరీక్షణాస్పదము నీవే,
**బాల్యము నుండి నా ఆశ్రయము నీవే కీర్తనలు 71 : 5**

దేవుని ప్రజలు దేవునియందు ఎల్లప్పుడు నిరీక్షణ కలిగి యుండవలెను. కారణం నిరీక్షణకు ఆధారము ఆయనే. దేవుడు తప్ప ఈలోకంలో దేవునిప్రజలకు నిరీక్షణ ఆధారము ఏమియు లేదు. బైబిల్‌లోని పరిశుద్దులు దేవునియందు నిరీక్షణ కలిగి జీవించారు. భయంకరమైన శ్రమల మధ్యలో నిందలమధ్యలో వ్యాధులమధ్యలో, రాజులయెదుట, అధికారులయెదుట, లోకం ఎదుట ప్రతిపరిస్థితిలో, ప్రతి సమయంలో, ప్రతి స్థలములో నిరీక్షణకు ఆధారమైన యేసయ్యనే ఆశ్రయించారు. ఆయనమీదనే ఆనుకున్నారు. అందునుబట్టి వారు మొదటిగా శ్రమను అనుభవించినా తరువాత ఆశీర్వదించబడి, వాగ్ధానాలకు వారసులైనారు. అ.పో॥పౌలు పత్రిక వ్రాస్తూ **"శ్రమ ఓర్పును ఓర్పు పరీక్షను పరీక్ష నిరీక్షణ కలుగజేయునని (రోమా 5 4)."** తన పత్రికలలో వ్రాస్తున్నాడు.

కొన్ని సార్లు వచ్చిన శ్రమలను బట్టి కొంతకాలము సహించిన తర్వాత ఏకార్యము జరగకపోగా నిరీక్షణను కోల్పోయినవారు ఉన్నారు. మనము ఆలాగునా ఉండక పరిశుద్ధులయొక్క నిరీక్షణను అలవర్చుకొని ఈ కడవరి కాలమందు నిరీక్షణ గల పరిశుద్ధులుగా జీవించుటకు దేవుడు సహాయం

చేయునుగాక! కొంతమంది దేవునిబిడ్డలు ఏవిధంగా దేవునియందు నిరీక్షణ కలిగి దీవింపబడ్డారో క్రింది భాగములలో గమనించెదము.

నిరీక్షణలేని కాలములో అబ్రహాము దేవుని నమ్మెను. ముసలి తనంలో తనకు పిల్లలు పుడతారని, ఇసుకరేణువులంతా సంతానం దేవుడు తనకు ఇస్తాడని అబ్రహాము నమ్మాడు. భార్య నిండు వృద్ధాపాయంలో ఉండగా స్త్రీ ధర్మం ఉడిగిపోయి తనకు అసలు పిల్లలు పుట్టరు అనే ఖచ్చితమైన నిర్ణయం తన మనస్సులో నాటుకున్న తర్వాత దేవుడు అంటున్నాడు అబ్రహామా నీకు నీభార్యకు ఈ వయస్సులో పిల్లలు పుట్టరని నూటికినూరు శాతం నిజమే. అయితే పిల్లలు పుట్టరని నిరీక్షణలేని మీ జీవితములో ఒక నిరీక్షణ కలిగిస్తాను. మరుసటి సం॥ నీ కౌగిటిలో నీకు చక్కని కుమారుడు వుంటాడు. తనకు పిల్లలు పుడతారని, నా గర్భంలో పిల్లలను మోస్తాను అనే నిరీక్షణ శారా మనస్సులో లేదు. ఇది అసాధ్యమైనది, ప్రకృతి ధర్మానికే విరుద్ధమైనది. అలాంటి సమయంలో దేవుని వాగ్దానం వాక్కు వారిని వెంబడించింది. అబ్రహాము దేవుని మాటను నమ్మాడు. నీతిమంతునిగా ఎంచబడ్డాడు. మరుసటిసం॥ స్త్రీ ధర్మం ఉడిగిపోయిన శారా ప్రసవించి కుమారున్ని కన్నది. నిరీక్షణలేని కాలములో శారా తొందరపడి హాగరు ద్వారా సంతానాన్ని పొందుకుంది. దేవుని వాగ్దానము స్థిరముగా వున్నా కొంతకాలము నిరీక్షించలేకపోయింది. అందునుబట్టి తాను తాత్కాలికముగా సంతోషాన్ని అనుభవించినా తరువాత తన జీవితము మీద తనకే విరక్తి కలుగునట్లుగా వేధనను అనుభవించింది. హాగరుదృష్టికి నీచురాలిగా మారింది. ఒక పనిమనిషిగా మారంది. కారణం నిరీక్షణకు ఆధారమైన దేవుని వాగ్దానాన్ని నమ్మక తన దేహము బలహీనము అవుతుండగా తాను విశ్వాసమందు బలహీనురాలై నిరీక్షణను కోల్పోయింది. తాను అనుభవించిన శ్రమ, నింద, అవమానము దేవుని సన్నిధిలో కన్నీరు కార్చునట్లుగా చేసింది.

వాగ్దానము చేసినవాడు నమ్మకస్తుడు గనుక ఎండ తీవ్రతలో

గుడారము వెలుపల కూర్చున్న అబ్రహాము దగ్గరకు వచ్చి, అబ్రహాముద్వారా ఆతిధ్యమును పొంది, ఆశీర్వదించాడు. అబ్రహామా, మరుసటినాటికి నీ కౌగిటిలో కుమారుడు వుంటాడు. ఆమాట వినిన వెంటనే శారా గుడారములోవుండి నవ్వింది. ప్రభువు అంటున్నాడు- శారా, నీవు ఎందుకు నవ్వావు? యెహోవాకు అసాధ్యమైన ఏదైనా ఉన్నదా? శారా- నేను నవ్వలేదని జావాబు ఇచ్చింది. అబ్రహామైతే పూర్తిగా దేవునిమీద నిరీక్షణను ఉంచాడు. దానికి ఫలితమే ఇస్సాకు. నిరీక్షణకు ఆధారం ఆలస్యమైనా అది తప్పక ఒక దినము ఫలిస్తుంది. దేవుని ప్రజలు నిరీక్షణ కలిగి వుండడం ఎంతో ఉత్తమమైన కార్యము. ఎండిన మొద్దు చిగురిస్తుందని లేఖనాలు సెలవిస్తున్నాయి. చిగురించే అనుభవాలు ఏమి లేకపోయినా చిగురింపచేయగల శక్తి మన ప్రభువుకు ఉంది. ఒకసారి ఒక సిస్టర్ గర్భసంచిని వైధ్యులు తొలగించారు. దైవజనులు ప్రార్థించగా, దేవుడు ఒక నూతనమైన గర్భసంచిని దేవుడు అనుగ్రహించి గర్భఫలాన్ని దేవుడు దయచేసాడు. క్షామాన్ని క్షేమముగా మార్చే దేవుడు మనదేవుడు. ఎడారిని ఏదేనుగా మార్చగల దేవుడు మన దేవుడు. గనుక నిరీక్షణ కలిగిన అబ్రహాము వలె మనమును నిరీక్షణను కలిగియుందము.

ప్రియమైన దేవుని బిడ్డలారా! నిరీక్షణకు ఆధారం లేని అబ్రహాము జీవితములో దేవుడు అద్భుతములు చేయలేదా? నీ జీవితములో చేయలేడా? నీ జీవితములో నిరీక్షణను కోల్పోయి బ్రతుకుతున్నావేమో! నా జీవితం చిగురిస్తుంది, పుష్పిస్తుంది, కాయలు కాస్తాను, ఫలములు కలిగిన విశ్వాసిగా ఫలభరితంగా నా జీవితం మారి, సుఖసంతోషాలు నిండుగా అనుభవిస్తాను అనే నిరీక్షణలేకుండా నీవు బ్రతుకుతున్నావేమో! నేను చాలా చదివాను ఉ ద్యోగం దొరుకుతుందన్న నిరీక్షణ నాకు లేదు, అయ్యో! నాకు చాలా అప్పులైపోయాయి, నా అప్పులు నా జీవిత కాలమంతా కష్టపడినా నేను తీర్చలేను అని కృంగిపోతున్నావేమో! ప్రభువు నీకు సెలవిచ్చునదేమనగా నిరీక్షణలేక

బ్రతుకుతున్న నా ప్రజలారా, మీకు అసాధ్యమైన కార్యాలన్ని నేను సాధ్యం చేయగలను. నిరీక్షణ లేక బ్రతుకుతున్న మీ కుటుంబాలలో ఒక నిరీక్షణను కలుగజేసి చిగురింపచేస్తాను. చీకటి బ్రతుకును వెలుగునట్లుగా నేను చేస్తాను అని ప్రభువు తన బిడ్డలకు వాగ్దానం చేస్తున్నాడు. "ఛ నా బ్రతుకు ఇంతే, నా జీవితం ఇంతే, నేను జీవితాంతం ఇలానే కష్టపడాలి, నేను ఈ భూమిమీద బ్రతకడం వ్యర్థమే, ఎప్పుడు నాకు రోగాలు సమస్యలు ఛ నా జీవితం ఎందుకు? మానవజన్మ ఎత్తి పుట్టాను నా జీవితానికి అర్థం లేకుండా అయిపోయింది. నా బ్రతుకులో సారం లేకుండా అయిపోయిందని" నిరుత్సాహ కూపములో నీవు ఉన్నావా? కృపాకాలములో నిరీక్షణ కోల్పోయి ఉన్న నీతో ప్రభువు అంటున్నాడు నీ జీవితాన్ని చిగురింపజేస్తాను.

ఇశ్రాయేలు ప్రజలను పరిపాలించిన సౌలు రాజుకు ఒక కుమారుడు ఉన్నాడు అతనిపేరు యోనాతాను. ఇతనికి ఒక కుమారుడు వున్నాడు. అతనిపేరు మెఫీబోషెతు. మెఫీబోషెతు కుంటివాడు. ఒకరోజు మెఫీబోషెతును పెంచుతున్న దాది తన చంకలో మెఫీబోషెతును ఎత్తుకొని పరుగెత్తుతుండగా కాలుజారి క్రిందపడిపోయింది. ఈ ప్రమాదంలో మెఫీబోషెతు యొక్క రెండుకాళ్ళు విరిగిపోయాయి. ఈ విధంగా మెఫీబోషెతు కుంటివాడు అయ్యాడు. చిన్నప్పటినుండి మెఫీబోషెతుకి అనేకరకాల పరిచర్యలు చేయవలసివచ్చింది. ఇతను పెద్దవాడు అయ్యాడు. అతను నడవలేడు, పరుగెత్తలేడు, తన పనులు తాను చేసుకోలేడు ఇతరుల సహాయం తీసుకోవాలి.

సౌలు యుద్ధములో చనిపోయాడు, తండ్రియైన యోనాతాను కూడా యుద్ధములో చనిపోయాడు. ఇప్పుడు రాజుతర్వాత రాజు లాంటివాడు ఈ మెఫిబోషెత్ ఒక్కడే మిగిలిపోయాడు. రాజ్యం లేదు, అధికారం లేదు ఏమిలేనివాడు. ఈ మెఫిబోషెత్ ఒక గ్రామములో నివసిస్తున్నాడు. ఇతను ఎప్పుడు కూడా ప్రభువా! నేను కుంటివాన్ని నాబ్రతుకు దౌర్భాగ్యమైన బ్రతుకు, ఎక్కడికి వెళ్ళాలన్నా ఇంకొకరిపై ఆధారపడాలి, ఏ పని చేయాలన్నా ఇంకొకరి సహాయం తప్పకుండా తీసుకోవాలి. ఎంత పనివారైనా ముందు బాగానే

మాట్లాడినా ప్రక్కకువెళ్ళి అసహ్యించుకుంటున్నారు. ఈ విధంగా రోజు రోజు తనలో తాను కుమిలిపోతూ వున్నాడు. తనకు తెలుసు నాకిక కాళ్ళురావు, నేనిక బాగుపడను, నేను పని చేయను, సమాజములో తల యెత్తుకొని జీవించలేను, నా బ్రతుకు ఎండిపోయిన బ్రతుకు అని నిరాశపడుతున్నాడు. నిరీక్షణకు ఆధారం లేకుండా పోయింది. నిరాశ నిస్పృహలో ఉన్నాడు.

దావీదు మహారాజు ఆలోచిస్తున్నాడు - నా మంచి స్నేహితుడైన యోనాతాను యుద్ధములో చనిపోయాడు. ఆయనకు నేనంటే ప్రాణము, నాకు ఆయనంటే ప్రాణము. నా స్నేహితుడైన యోనాతానును బట్టి రాజునైన నేను సహాయం చేయడానికి సిద్ధముగా ఉన్నాను ఎవరైన యోనాతాను కుటుంభస్తులు ఉన్నారా అని ఆరా తీసినప్పుడు మెఫీబోషెతు ఉన్నాడని తెలుసుకొని మెఫీబోషెతును దావీదు పురమునకు రప్పించినాడు.

**"అందుకు దావీదు- నీవు భయపడవద్దు, నీ తండ్రియైన యోనాతాను నిమిత్తము నిజముగా నేను నీకు ఉపకారము చూపి నీ పితరుడైన సౌలు భూమి అంతయు నీకు మరల ఇప్పింతును. మరియు నీవు సదాకాలము నా బల్లయొద్దనే భోజనము చేయుదువని సెలవియ్యగా, అతడు నమస్కరించి- చచ్చిన కుక్కవంటివాడనైన నా యెడల నీవు దయచూపుటకు నీ దాసుడనగు నేను ఎంతటివాడను? అనెను (౨ సమూయేలు ౯:౭)."**

పడకమీద వాసనకొడ్తున్న వానిని రాజు ఇంట్లో కూర్చుండబెట్టాడు. రాజు పిలిపించి, తన ఇంట్లో స్థానమిచ్చి, రాజు తినే బోజనపు బల్ల మీద కూర్చుండబెట్టి రాజు అతను ఇద్దరు కలిసి భోజనం చేస్తున్నారు.

నాకు ఇది సాధ్యమా? అని నీవు అనుకుంటున్నావేమో, నీవు బలహీనుడవని బాధపడకు, నీవు కుంటివాడవని, నీకు అప్పులు ఉన్నాయని, క్యాన్సర్ రోగం ఉందని, నాకు పిల్లలు లేరని బాధపడకు, అయ్యో! నాకుటుంబం ఎండిపోతుందని, నా పిల్లలు నా చేతికి రావడం లేదని నాకు షుగర్, బిపి ఉందని, కిడ్నీలో రాళ్ళున్నాయని బాధపడకు, ఏ విషయములో నీవు బాధపడకుండా దేవునియందు నిరీక్షణ కలిగి ప్రభువా నీవు నాకు ఉన్నావు చాలు అని నీవు ఎప్పుడైతే ప్రభువు మీదనే నిరీక్షణ కలిగి ఉంటావో దేవుడు నీ

నిరీక్షణను నిరర్థకం చేయడు. కుంటివాడైన మెఫిబోషెత్‌ను తీసుకువచ్చి, రాజు ఇంట్లో కూర్చుండబెట్టి, రాజ భోజనం పెట్టిన దేవుడు నీకు కూడా శ్రేష్టమైన బ్రతుకును ఇచ్చి, ఆశీర్వాదాన్ని ఇచ్చి, దీవించి నిన్ను ఉన్నతమైన స్థానానికి హెచ్చిస్తాడు.

ప్రవచనాత్మకంగా  నేను ఈ మాటలను ప్రకటిస్తున్నాను. వీటిని నీ మనస్సులో నాటుకో. ఈ కుంటివాడైన మెఫిబోషెతు ఇలాంటి ఉన్నత స్థితిలో తాను ఉంటానని ఎన్నడైనా ఆశించాడా? ప్రభువా! నన్ను పైకి తీసుకురా, గొప్పవాన్ని చేయు, రాజు ఇంటికి తీసుకువెళ్ళి రాజభోజనం పెట్టమని కోరుకున్నాడా? అతనికి అలాంటి ఆలోచనే మనస్సులో రాకపోయినా దేవుడు మెఫీబోషెతు జీవితములో గొప్పకార్యాములు చేసాడు. నీవు తలంచకపోయినా దేవుడు నిన్ను ఘనపరచి హెచ్చిస్తాడు. నిన్ను తలగా నిలబెడ్తాడు, ఉన్నతమైన శిఖరాలకు ఎక్కిస్తాడు. మెఫిబోషెతు ఎప్పుడు చనిపోదామా! అని ఎదురు చూస్తున్నాడు. దేవుడు అన్నాడు నీవు చనిపోవడం కాదు కుమారుడా! నిన్ను సీయోనుకొండమీద దావీదు దగ్గర కూర్చుండబెడతాను అని ప్రభువు ఉద్దేశించి ఉన్నాడు. ఇలాగు చేయడానికి దావీదు మనస్సునకు ప్రేరేపణ కలిగించినది కూడా దేవుడే.

ఏ పరిస్థితి ఎదురైనా నిరుత్సాహపడకండి, నా సేవా జీవితములో నిరుత్సాహపరిచే అనేక ఆటంకాలు నాకు ఎన్నో ఎదురైనాయి. చాలాసార్లు ఎవరూలేరని అనుకున్నాను. అయితే ప్రభువు నా దగ్గర ఉండి, నేనున్నాను నిరుత్సాహపడకు, అన్ని నేను చూసుకుంటానని ఎన్నోసార్లు ధైర్యపరిచాడు.

నయోమి ఉంది, నయోమి యొక్క భర్త చనిపోయాడు, కుమారులు చనిపోయారు. ఇక నేను ఎందుకు బ్రతకడం? నాభర్త పోయాడు. నాపిల్లలు పోయారు. ఇక నేను ఎవరికోసం బ్రతకాలి? మధురంగా ఉన్న నా జీవితం మారాగా చేదుగా మారిందని తలిచి కుమిలి కుమిలి ఏడ్చి నిరాష కూపములో అట్టడుగునా దిగజారింది నయోమి. తిరిగి తన స్వదేశానికి బయలుదేరి వస్తుంది.

తన చిన్నకోడలు రూతుకూడా తనతో బయలు దేరింది. ఆకలితో, నిరాశతో కడుపేదస్థితిలో ఉన్న అత్తతో వచ్చింది. నయోమి రూతు వీరు ఊరిలోనికి రాగానే ఈమె నయోమి కదా? మీరు వెళ్ళేటప్పుడు ఎంతో సంతోషముగా కుటుంబ సమేతముగా వెళ్ళారు. ఏమి జరిగింది ఇలాగా వచ్చావు? నీ భర్త ఎక్కడ? నీ కుమారులు ఎక్కడ? ఇలా బాధపడుతున్నావేమిటి? అసలు ఏమి జరిగిందని అందరు పలకరిస్తూ అడుగుతున్న మాటలకు నయోమి బోరుగా ఏడుస్తుంది. అయ్యో ఏమి చెప్పమంటారు? నా బ్రతుకు నయోమి (మధురం) కాదు నా బ్రతుకు మారా (చేదు)గా మారిందని ఏడుస్తుంది. భర్త చనిపోయాడనే దు:ఖం, గుండెల్లో పీడిస్తుంటే, రెండు కళ్ళలాంటి ఇద్దరు కుమారులు తన కళ్ళముందే చనిపోయేసరికి నయోమి ఏడ్చి సొమ్మసిల్లి మీరు నన్ను నయోమి అని పిలువకండి, నన్ను మారా అని పిలవండి. ఒకప్పుడు నేను మధురమైన అనుభవాలు కలిగిన జీవితాన్ని జీవించాను. మధురమైన జీవితాన్ని దేవుడు నాకు ఇచ్చాడు. ఇప్పుడు నా భర్త చనిపోయి, నా కుమారులు చనిపోయి నా జీవితం మారాగా చేదుగా మారింది గనుక నన్ను మారా అని పిలవండి అని ఏడ్చింది.

ఇక ఎన్నడు కూడా నయోమి తన జీవితం మధురంగా మారుతుందని అనుకోలేదు. అయితే ఆకాశమందున్న దేవుడు నయోమి జీవితంలో సంతోషాన్ని కలిగించి, రూతు జీవితాన్ని మళ్ళీ చిగురింపజేసాడు. ఆ ఊరిలో ఒక ధనవంతుడు ఉన్నాడు. అతనిపేరు బోయాజు. బోయాజు నయోమి, రూతులకు సమీప బంధువుడు అవుతాడు. బోయాజు పొలములో పనిచేయడానికి రూతువెళ్ళింది. రూతు సమీప బంధువని తెలుసుకొని, అనేక మాటలు జరిగిన తర్వాత ఆ ఊరిలోనే ధనవంతుడైన బోయాజుకు భార్యగా మారింది. రూతు మంచి ప్రవర్తననుబట్టి ఆమెయొక్క మంచి సాక్ష్యాన్ని బట్టి రూతును బోయాజు పెళ్ళి చేసుకొని మంచిజీవితం జీవించారు.

దిక్కులేనివారుగా వచ్చిన నయోమి, రూతు ఇప్పుడు ధనవంతులుగా మారారు. సంపన్నులుగా, ఆశీర్వాదకరమైన జీవితం జీవించారు. నేను

ధనవంతునికి భార్యగా మారతాను, నాకుటుంబం చిగురిస్తుంది, నాకు కుమారుడు జన్మిస్తాడు, నావంశములోనే యేసుప్రభువు, లోకరక్షకుడు, లోక కళ్యాణం చేసేవాడు జన్మిస్తాడని ఎప్పుడైన రూతు ఆలోచించిందా? సొమ్మసిల్లిపోయి ఇకమేమెప్పుడు పైకిరాము, బ్రతుకంతా ఇంతే అని నిరీక్షణలేని వారిని దేవుడు పైకిలేవనెత్తాడు. పెంటకుప్పలనుండి దీనులను పైకిలేవనెత్తువాడు ఐశ్వర్యవంతులుగా మార్చువాడు యేసయ్యే. నన్ను ధనవంతునికి భార్యగా చేయమని రూతు ప్రార్థన చేయలేదు, ప్రభువా నాకు మంచిబోజనం పెట్టమని నయోమి ప్రార్థన చేయలేదు, ఉన్నదాంట్లోనే సర్దుకుంటూ బ్రతుకుతూ జీవిస్తున్న అలాంటివారిని దేవుడు ఘనపరచి, హెచ్చించి, ఆ ఊరిలో ధనవంతులుగా నిలబెట్టాడు.

ప్రియమైన దేవునిబిడ్డలారా! ఈరోజు నీ పరిస్థితి కూడా అలాగే ఉండవచ్చు, అన్ని పోగొట్టుకొని సరియైన వస్త్రాలులేక, సరియైన భోజనం లేక, సరియైన ఇల్లు లేక బాధపడుతున్నావేమో! పిల్లలు లేక బాధపడుతున్నావేమో, ఇదిగో నీ జీవితం కూడా రూతు జీవితంవలె మధురంగా మారుస్తాడు . తప్పక ప్రభువు నన్ను ఘనపరుస్తాడు అనే విశ్వాసం నీకు ఉందా? ఏలాంటి పరిస్థితియైన దేవుని మీద విశ్వాసము ఉంచండి. దేవుని మీద ఆధారపడే విశ్వాసం నీ హృదయములో పెంచుకుంటే నీ జీవితములో దేవుడు ఏదైనా చేయగలడు. మన దేవుడు సర్వశక్తిమంతుడు. గనుక దేవునియందు నిరీక్షణ ఉంచి, నీవు ఏ విషయమై బాధపడుతున్నావో, కృంగిపోయావో, నీరసించిపోయావో దానిని ప్రభువుకు అప్పగించి, నీ కుటుంబ పరిస్థితి ఏదైనా దానిని సరిదిద్దగల దేవునియెదుట నిరీక్షణయుంచి ప్రార్థించండి! తప్పక ప్రభువు సహాయం చేస్తాడు. ప్రభువు వున్నాడనే ధైర్యముతో, నిరీక్షణతో ఉండండి. నిరీక్షణలేని కాలంలో దేవుడు నిరీక్షణకు ఆధారమైయున్నాడు. ఈ కృపాకాలములో మరి ఎక్కువగా నిరీక్షణకు ఆధారమైన దేవునిపైనే ఆనుకుందాము. గనుక అధైర్యపడక ధైర్యముతో విశ్వాసాన్ని కొనసాగించుదము. దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్ ...

నిస్సీ

# బైబిల్ సెమినార్

## 2017 జూలై 1వ తేదీ నుండి
## 31 వ తేది వరకు

స్థలము : **నిస్సీ ప్రార్థనా మందిరము**

## నిర్మల్

భోధించువారు:

# పరిశుద్ధాత్మ దేవుడు

వివరములకు మరియు అప్లికేషన్ ఫారములకు సంప్రదించవలసిన మా చిరునామా

## నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీ నగర్, నిర్మల్ జిల్లా

**www.nissiministries.co.in**

**cell:9390011485, 7702348500**

## ఈ క్రింది సభలనిమిత్తమై ప్రార్థించండి

| | | |
|---|---|---|
| మార్చి | 22 | ఇసుకపెల్లి |
| " | 24,25 | లక్ష్మాణ్ చందా |
| ఏప్రిల్ | 6 | చీరాల |
| " | 7 | హైదరాబాద్ |
| " | 10, 11 | పెద్ద మునిగల్ |
| " | 11,12 | సదాశివపేట్ |
| " | 13 | బేతెంచెర్ల |
| " | 17,18 | చిలకలూరిపేట |
| " | 19, 20 | ఒంగోలు |
| " | 24,25 | షాద్‌నగర్ |
| " | 26 | అద్దంకి |
| " | 27, 28 | నిజాంపట్నం |

### గమనిక :

* ఈపత్రిక మీకు ఆశీర్వాదకరముగా  ఉన్నట్లయితే ఇతరులకు పరిచయం చేయండి.
* మీ అడ్రస్‌ను ఈ మొబైల్ నంబర్‌కు **9390011485 - S.M.S** చేసినచో మీకు పత్రిక పంపించబడును.
* లేదా మీ ఈమేయిల్ ఐడి (E Mail ID) పంపినచో మీకు మేయిల్ చేయబడును.

**ఈ పరిచర్య నిమిత్తం కానుకలను, చెక్కులను, డిడిలను**
**ఈ క్రింది అడ్రస్సుకు పంపగలరు**

**M.Jayaraju  SBI-Bank Branch: Nirmal**
**A/c No: 31665876753**  **IFSC Code: SBIN0006405**

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా
7. స్తోత్రార్పణ NEW

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. దేవుని ఆత్మను నెమ్మది పరచుట
14. పైకి లేపు వాడు
15. షిత్తీము లోయ 1
16. షిత్తీము లోయ 2
17. యాకోబులో వంకరతనము లేదు
18. యాకోబు
19. బలవంతులుగా మార్చే దేవుడు
20. మీరు దేవుని వ్యవసాయమునైయున్నారు

## మా పుస్తక ప్రచురణలు

1. క్రైస్తవ కుటుంబం
2. నిస్సీ వర్తమానాలు
3. బ్రతుకు బ్రతుకుగా మారుట

## ప్రసంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2. పరిశుద్ధత గుర్చి దర్శనము
3. రమ్యమైన గుడారము
4. దహించు అగ్ని
5. ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీన మనస్సు తో చేసిన ప్రార్థన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉద్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21. జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం.
మా అడ్రస్ ...

**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal-dist. 504106**
**Phone:08734-240147, 9390011485**

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2012-14
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

**శాస్త్రీనగర్, నిర్మల్ 504106**

**ఫోన్ : 08734-240147, 9390011485**

Website: www.nissiministries.co.in

Email ID: nissi.jayadwajamu@gmail.com

**Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Edited Printed & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**